18వ
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,17 మార్చి 2025 8 పేజీలు


# 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## – విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపిన జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఈనెల 17 నుంచి 10వ తరగతి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కలెక్టర్ ఆల్ ద బెస్ట్ (శుభాకాంక్షలు) తెలుపుతూ, సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు పరీక్షాకేంద్రం వద్దకు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవన్నారు. పాఠశాల యూనిఫారం ధరించిపరీక్షకు హాజరు కాకూడదన్నారు. సోమవారం నుంచి మొదలయ్యే పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మార్చి 17 నుండి 31 వరకు 10వ తరగతి రెగ్యులర్ వారికీ, 17నుండి మార్చ్ 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలు ఉదయం 9.30నుండి 12.45 వరకు జరుగుతాయన్నారు. రెగ్యులర్,ప్రైవేటు కలిపి జిల్లాలో 133 కేంద్రాల్లో 25,179 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్స్ నుండి 793,మంది విద్యార్థులకు గానూ 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమగు బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలు కట్టుదిట్టంగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాకుండా చూడాలని సంబంధిత అధికారులు, ఇన్విజిలేటర్లకు ఇప్పటికే స్పష్టం చేశామన్నరు. పరీక్షలు నిర్వహించే సమయంలో అన్నిపరీక్షా కేంద్రాల పరిధిలో 163–బి సిఆర్ పిసి సెక్షన్ అమల్లో ఉంటుందన్న. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాలను, నెట్ సెంటర్లను మూసి ఉంచాలని ఆదేశించడం జరిగింది అన్నారు. మరో ఐదుగురు అదనపు డిపార్ట్మెంటల్ అధికారులు ,62 మంది కస్టోడియన్లను నియమించమన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, రూట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణకు 1,120 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందన్నారు.

# పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శనీయం

## – జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ,ఆర్యవైశ్యుల సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవంలో పాల్గొని శ్రీ మావుళ్ళమ్మ గుడి వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు,పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అమర జీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శమని అన్నారు. ఆంధ్రుల జాతిపిత శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్రులు ఉన్నంతకాలం చిర స్మరణీయులనీ, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసిన ఆయన దృఢ సంకల్పం, త్యాగనిరతి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని శాసన సభ్యులు,పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భాష ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటుకు తన ప్రాణాలను

- తరువాయి 2లో..

# కూటమి పాలనలో అన్నదాతలకు తీవ్ర అన్యాయం





## – మాజీ మంత్రి డా.కారుమూరి వెంకటనాగేశ్వరరావు ధ్వజం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జగనన్న ప్రభుత్వంలో రైతుల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిందని, కానీ కూటమిపాలనలో అన్నదాతలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని మాజీమంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వర రావు ఆరోపించారు. ఆదివారం స్థానిక జిల్లా వైసిపి కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు టిడిపి హయాంలో 17,94,వేల మంది రైతుల నుంచి 2 కోట్ల 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తే, 2019 నుంచి 2024 వరకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో 37,70వేల మంది రైతుల నుంచి 3 కోట్ల 40 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందన్నారు.అంటే బాబు ప్రభుత్వం కంటే రెట్టింపు రైతుల దగ్గర ధాన్యం సేకరించామని, ఇది రైతుల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అని కారుమూరి వివరించారు.

**అమరజీవికి ఘననివాళులు –** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షులు గుడిదేశి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన ఆంధ్ర రాష్ట్ర సాధకుడు అమరజీవి

- తరువాయి 2లో..







# కేంద్ర మంత్రి వర్మను పరామర్శించిన ఎమ్మెల్యేలు పత్సమట్ల, పితాని,జిల్లా కలెక్టర్,జె.సి,ఎస్పి

**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఢిల్లీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడ్డ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. శ్రీనివాస వర్మ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతి గురించి జిల్లా కలెక్టర్ నాగరాణి తో శ్రీనివాస వర్మ కొద్ది సేపు చర్చించారు. పరామర్శించిన వారిలో విశాఖ డెయిరీ చైర్మన్ ఆనంద కుమార్,తణుకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముళ్ళపూడి రేణుక తోపాటు పెద్ద సంఖ్యలో శ్రేయోభిలాషులు, కూటమి పార్టీల నాయకులు ఉన్నారు.

# ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు

## రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డా.నిమ్మల

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్,నరేంద్ర మోడీ సహకారంతో తెలుగు జాతి అభివృద్ధి అమరావతి ప్రజా రాజధాని వైపు ప్రపంచం చూసేలా నెంబరు వన్‌గా తీర్చిదిద్దనున్నారని మంత్రి రామానాయుడు అన్నారు. ఆదివారం పాలకొల్లులో గాంధీ బొమ్మల సెంటర్లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కూటమి నాయకులతో కలిసి పూలమాలవేసి మంత్రి రామానాయుడు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

- తరువాయి 2లో..



# శక్తి యాప్,మహిళా భద్రత పై అభయ రక్షక దళం అవగాహన






ఏలూరు,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళ బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన శక్తి యాప్,మహిళా భద్రత పై అవగాహన,శక్తి యాప్ డౌన్ లోడ్ మహిళలు ఆండ్రాయిడ్ ఫోన్లో చేసిన మహిళా పోలీస్ స్టేషన్ మహిళ పోలీస్ సిబ్బంది. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై అభయ రక్షక దళం మహిళలు,బాలికలు,వృద్ధుల రక్షణ కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా, శక్తి యాప్ ఉపయోగాలు, సైబర్ నేరాలు, మహిళల భద్రత, ఆత్మరక్షణ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్న మహిళలు ఒక్క క్షణంలో సహాయం పొందగలరని తెలిపారు. పోలీసులు తక్షణం స్పందించేలా రూపొందించబడిన అత్యవసర భద్రతా యాప్.ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కితే కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందుతుంది.ఆన్‌లైన్ హెరాస్‌మెంట్, వేధిం పులు, అత్యవసర పరిస్థితులలో ఉపయోగించవచ్చు. మహిళా భద్రత కోసం టోల్ ఫ్రీ నెంబర్లు:112 అత్యవసర సేవలు1930 సైబర్ నేరాల నివారణ1098 బాల్య వివాహాల నివారణఏలూరు జిల్లా వాట్సాప్ నె ంబర్: 955035 1100భద్రతా చైతన్యం పెంపొందించడానికి చర్యలు తీసుకుంటున్నారు.

## ఏలూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం



ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక రామకోటి ప్రాంగణంలో ఆదివారం ఎం జె ఎఫ్ లయన్ మానేపల్లి రామారావు ఆధ్వర్యంలో పరమహంస యోగానంద నేత్ర వైద్యశాల వారి నేతృత్వంలో 126 మందికి ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించి,16 మందికి ఆపరేషన్లుగా నిర్ధారించి,హాస్పిటల్ కు తీసుకువెళ్లారు. మరో 27 మందికి కళ్ళజోళ్ళు లను సబ్సిడీ ధరలపై అందజేశారు.ఈ కార్యక్రమం ప్రతినెల మూడవ ఆదివారం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొలిశెట్టి సురేష్ కుమార్, బి.విటల్,చెన్నా వెంకటరామయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

**– జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఎన్.వి.ఆర్. వరప్రసాద్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఏలూరు,జంగారెడ్డిగూడెం,నూజివీడు డిపోల నుండి ఈనెల 17వ తేదీ నుండి ఏప్రియల్ 1వ తేదీ వరకు జరుగు పదవ తరగతి పరీక్షలకు ఈ మూడు డిపోల నుండి కేవలం హాల్ టికెట్ చూపించి మీ ఇంటి నుంచి పరీక్ష కేంద్రాలకి ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చునని జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఎన్.వి.ఆర్ .వరప్రసాద్ తెలిపారు. ఈ ప్రయాణం పల్లె వెలుగు,అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో అనుమతించబడును. కేవలం పరీక్ష జరుగు రోజుల్లో మాత్రమే ఈ బస్సులలోకి ఉచితంగా అనుమతించబడును.ఈ సదవకాశాన్ని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులు



**భీమవరం,మేజర్ న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ , జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి గణపతిరావు, ఏ ఎస్ డబ్ల్యు కె. వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ వసతి గృహాల అధికారులు, సిబ్బంది తదితరులు శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మందేశ్వరస్వామికి భక్తుల తైలాభిషేకాలు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మంద పల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామివారి దేవ స్థానంలో శనివారం సంద ర్భంగా భక్తులు పోటెత్తారు .తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి,అనంతరం భక్తులచే తైలా భిషేకాలు,సర్వ దర్శనములు జరిపించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇంఛార్జి ఆలయ సహాయ కమిషనర్,కార్య నిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.తైలాభిషేకముల ద్వారా రూ.1,35,825,అలాగే అన్న ప్రసాదం విరాళాలుగా రూ.36,621 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలియజేశారు.

# 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద అమలులో 144 సెక్షన్ : సిఐ విల్సన్



**భీమడోలు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భీమడోలు సర్కిల్ పరిధిలో 10 కేంద్రాల్లో 10వ తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయని, సర్కిల్ ఇన్స్పెక్టర్ యు.జె. విల్సన్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందు కేంద్రాలకు చేరుకునే విధంగా ఉండాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని చెప్పారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్లో అనుమతించరన్నారు. విద్యార్థులు జేబులు ఎక్కువగా గల, లేదా ఎక్కువ డిజైన్లు గల దుస్తులను ధరించకపోవడం ఉత్తమమన్నారు పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో జిరాక్స్ షాపులను మూసివేయాలన్నారు.

# పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శనీయం

మొదటిపేజి తరువాయి

అర్పించిన అమరుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.గణపతి రావు,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, తాహసిల్దార్ రావి రాంబాబు,ఏ ఎస్ డబ్ల్యు కె.వెంకటేశ్వర్లు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, వివిధ ఆర్య వైశ్య సంఘాల అధ్యక్షులు, వబిలి శెట్టి వెంకటేశ్వరరావు, ఓలేటి శ్రీనివాస్, కంచర్ల వెంకట రమణారావు,ఐ టి పొట్లూరి గోవెంకట కృష్ణారావు, వి.వెంకటేశ్వరావు. పి.శ్రీనివాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అన్నదాతలకు తీవ్ర అన్యాయం

మొదటిపేజి తరువాయి

పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆ మహానుభావుడిని స్మరించుకుంటూ నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు,ఏలూరు నియోజకవర్గం ఇంచార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ (జెపి) చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నెరుసు చిరంజీవులు, మాజీ డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు , సీనియర్ నాయకులు గంట మోహన్ రావు,యూత్ అధ్యక్షులు సాయి ప్రదీప్, లీగల్ సెల్ అధ్యక్షులు తంబి,జిల్లా కార్యదర్శి జనార్దన్, రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రటరీ డా.గాజుల బాజీ, ఆర్టీఏ విభాగ అధ్యక్షులు మద్దాల ఫణి, డాక్టర్స్ విభాగా అధ్యక్షులు కొవ్వాడ దుర్గారావు, యూత్ నాయకులు సునీల్, శంకర్, రమేష్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు

మొదటిపేజి తరువాయి

తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలిపేందుకు ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు స్ఫూర్తిదాయకం అన్నారు.ప్రజా రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహంతో పాటు స్మృతి వనం ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు నిర్ణయం తెలుగు ప్రజలకు ఎంతో గర్వకారణం అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతుందని మంత్రి తెలిపారు.స్వాతంత్ర్య ఉద్యమంలో శ్రీరాములు నిస్వార్థ పోరాటయోధునిగా మహాత్మా గాంధీజీ నుంచి ప్రశంసలు అందుకున్నారని తెలిపారు.తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన చేసిన ప్రాణత్యాగంతో రాష్ట్రం ఏర్పడిందని,దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అదే పునాది అయ్యిందని తెలిపారు.బహుజనులు ఆలయ ప్రవేశాలకు,బడుగు బలహీన వర్గాలు వారికి బాసటగా నిలిచిన మహానుభావులు అని మంత్రి కొనియాడారు.శ్రీరాములు త్యాగం,సత్యం, అహింస,హరి జనోద్ధరణకు జీవితమంతా ధారబోసిన మహా పుణ్య పురుషుడు అని అన్నారు. అమరజీవి ఆశయ సాధన కోసం పునరంకితం అవుదామని,రాష్ట్ర అభివృద్ధికి మనమంతా కలిసికట్టుగా అడుగులు వేద్దామని మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామ్మోహన్, నాయకులు గుండేటి వెంకటేశ్వర రావు,పెచ్చెట్టి బాబు, కర్నేని గౌరు నాయుడు,బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు,ఉన్నమట్ల కబర్ధి, జక్కంపూడి కుమార్ , శ్రీకాకొల్లు వెంకన్న వెంకన్న,గాది సుబ్బారావు, గాది వెంకన్న, ఇమిడి రాజేష్ ,కోడి విజయభాస్కర్,కర్నేని గౌరునాయుడు,పొట్లూరి శ్రీనివాస్, బందెల భాస్కరరావు, కడలి గోపాలరావు,చినమిల్లి గణపతి రావు, సెదగం సురేంద్ర, బిట్ట లక్ష్మీనారాయణ, దీప్తి అప్పారావు, మేడిశెట్టి కేశవ పట్టణ ఆర్యవైశ్యులు, పట్టణ ప్రజలు, టిడిపి,బిజెపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 23న ఏలూరులో లయన్స్ జిల్లా సమావేశం






**ఏలూరు,మేజర్ న్యూస్ :** లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు అధ్యక్షతన ఏలూరు గ్రీన్ సిటీ లోని లయన్స్ భవనం నందు జిల్లా నాలుగవ క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. వేణు బాబు మాట్లాడుతూ ప్రపంచంలో సంభవించే విపత్కర పరిస్థితులలో లయన్స్ అంతర్జాతీయ సంస్థ అందించే చేయూతకై మనం ఇంటర్నేషనల్ కు ఇచ్చే విరాళాలు ఇప్పటివరకు 90 వేల డాలర్ల కు పైగా సేకరించామని లక్ష డాలర్ల వరకు అందించడానికి సభ్యులందరూ కృషి చేయాలని, అలాగే ఈనెల 23వ తేదీన ఏలూరు క్రాంతి కళ్యాణ మండపంలో జరిగే జిల్లా కన్వెన్షన్ కార్యక్రమానికి ఎక్కువ మంది సభ్యులు రిజిస్టర్ చేయించుకొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ప్రథమ వైస్ గవర్నర్ పాపారావు నాయుడు మాట్లాడుతూ లయన్స్ అందించే సేవలు ప్రపంచంలోనే అత్యుత్తమమైనవని,దానికి మన జిల్లా ముందు వరసలో ఉండటం జిల్లాకే గర్వకారణమని అన్నారు. జిల్లా హానరరీ కమిటీ చైర్ పర్సన్ గట్టిం మాణిక్యాలరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లా లయన్స్ జిల్లా టీం విశిష్టమైనటువంటి సేవలు అందించిందని కొనియాడారు. జిల్లా ద్వితీయ వైస్ గవర్నర్ డాక్టర్ డి సుబ్బారావు మాట్లాడుతూ సామాజిక అభ్యున్నతికై లయన్స్ చేసే సేవలు మరింత విస్తృతం చేయాలని,దానికి మనందరం ఒక్కతాటిపై ఉండి జిల్లా పేరుని ఉన్నత స్థానంలో నిలబెట్టడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్స్,జోన్ చైర్ పర్సన్ లు,గ్లోబల్ యాక్షన్ టీం కోఆర్డినేటర్లు,జిల్లా చైర్ పర్సన్స్ తదితరులు ఇప్పటివరకు జిల్లా సాధించిన ప్రగతి గురించి వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు వి.రమేష్ దత్తు, ఎం.శ్రీహరి,వి.రామారావు, ఎల్. వెంకటేశ్వరరావు,చీఫ్ ఎడిటర్ పి వెంకటస్వామి,వి.విష్ణుకుమార్, సిహెచ్.రామమోహనరావు,కె.ఎన్.వి.సత్యనారాయణ,వి. రత్నకుమార్, ఎం.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** రోజురోజుకు వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బతో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కె.వె ట్రిసెల్వి జిల్లా ప్రజలకు సూచించారు. ఎండ తీవ్రత వడగాల్పులు సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండ తీవ్రత గురించి ఎప్పటి కప్పుడు సమాచారం తెలుసుకుంటూ ఎండ తీవ్రత వల్ల అప్రమత్తంగా వుంటూ నెత్తికి టోపీ లేదా రుమాలు కట్టుకొని, కాటన్ వస్త్రాలు ధరించాలని సూచించారు. తరచుగా నీటిని త్రాగుతూ ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోస్, ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగాలన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు లేక నిమ్మకాయ రసం, కొబ్బరినీరు తాగాలన్నారు. ఎవైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యున్ని సంప్రదిం చాలన్నారు. శరీరాన్ని డీహైడ్రేడ్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బొనేటెడ్ శీతల పానీయాలు మానుకోవాలని సూచించారు.

## శాశ్వత నిత్యాన్నదాన పథకానికి రూ.3 లక్షల విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్టుకు ఆదివారం ఉదయం కేసరటపెలి వాస్తవ్యులు జాస్తి మధు కళ్యాణ్ మూడు లక్షల విరాళాన్ని అందించారు.ముందుగా వారు కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించుకున్నారు. అనంతరం ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి సమర్పించారు. దాతాకు ఆలయ సూపరిం టెండెంట్ డి.వి.ఎన్ రాజు బాండుపత్రాలను స్వామివారి ప్రసాదం అందించే అభినందనలు తెలిపారు.

## అమరజీవికి ఘన నివాళులు అర్పించిన ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు మారవెంకటేశ్వరరావు





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకుని నేడు స్థానిక ఏలూరు రోడ్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆడిటోరియం వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి శ్రీ ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్, సంయుక్త ఆధ్వర్యంలో నివాళు లు అర్పించారు. శ్రీ ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు మారం వెంకట ేశ్వరరావు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్ర ఉన్నతికి పాటుపడి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు ను కీర్తించారు. ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి నున్న సుందరరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి భాషా సంయుక్త రాష్ట్రాలన్నీ ఏ భాష మాట్లాడేవారు ఆ రాష్ట్రం ఒక్కటిగా ఉండాలని ఆకాంక్షించారు. పూర్వాధ్యక్షులు పేరూరి కాశయ్య, మండవల్లి నాగేంద్రరావు ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళి మాట్లాడారు. హరిజనులకు దేవాలయ ప్రవేశం కల్పించాలని, వితంతువులకు పునర్వివాహం చేయాలని పోరాటాలు చేశారు. ఆ మహనీయులు భారత స్వతంత్ర ఉద్యమంలో గాంధీజీ చేసే పోరాటానికి ఆకర్షితులై ఉన్న ఉద్యోగాన్ని రాజీనామా చేసి ఆస్తులన్నీ తల్లిదండ్రులకు అన్నదమ్ములకు ఇచ్చేసి సబర్మతి ఆశ్రమంలో గాంధీజీ ఉద్యమాలకు తోడుగా ఉంటూ ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పలుమార్లు జైలు శిక్ష అనుభవించరని ఆయన సేవలను కొనియాడారు. 1952 అక్టోబర్ 19వ తేదీనుండి డిసెంబర్ 15వ తేదీ రాత్రి 11:25 నిమిషాలకు వరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆసువులు బాసినారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి అనిల్, శ్రీ ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్ బోగవల్లి రమేష్, ఆలయ సెక్రటరీలు ఆలపాటి చిన్న, ఆలపాటి సత్యనారాయణ, గ్రంథాలయ సెక్రటరీ కొత్త శివ జాయింట్ సెక్రెటరీ హనుమంతు డైరెక్టర్లు రాంబాబు, పులవర్తి రాంపండు, పులపర్తి పవన్, ఆంజనేయులు, పొన్నగంటి వెంకట్రామయ్య, పెరుమాళ్ళ వెంకటరత్నం, ఎం గంగాధర్, ఉపాధ్యక్షులు పెనుగొండ శ్రీను, పొన్నగంటి నాగలక్ష్మి, నారాయణ, కొండూరి రాము, సమయమంతుల వైకుంఠం వాసవి క్లబ్ సెక్రటరీ మండ పవన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జూబ్లీ రోడ్లో చలివేంద్రం ప్రారంభించారు.

## పాలకొల్లు ఏఎంసి చైర్మన్ ఎవరికి దక్కేనో ?


మామిడి శెట్టి పెద్దిరాజు


కోడె విజయభాస్కర్

**పాలకొల్లు,మేజర్న్యూస్:** కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులు భర్తీకి రంగం సిద్ధం చేస్తోంది. జనసేన, బిజెపి, తెలుగు దేశం పార్టీలకు సమానమైన న్యాయం చేయాలనే సంకల్పంతో ఇప్పటికే ఆయా పార్టీలు జాబితాలను సిద్ధం చేసుకు ంటున్నారు, ఈ తరుణంలో పాలకొల్లు వ్యవసాయం మార్కెటింగ్ యార్డ్ కమిటీ చైర్మన్ పదవి కీలకంగా మారింది, పాలకొల్లు మండల టిడిపి అధ్యక్షులు కోడే విజయభాస్కర్, యలమంచిలి మండలం టిడిపి అధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు ఈ పదవి కోసం పోటీ పడుతున్నట్టు తెలిసింది. ఏఎం సి చైర్మన్ పదవి బీసీ సామాజిక వర్గం శెట్టిబలిజకి చెందిన ఇరువురు పోటీ పడడం గమనార్హం.

## శ్రీవారి సన్నిధిలో అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి దంపతులు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్య క్షేత్రం ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అనపర్తి నియో జకవర్గ శాసన సభ్యులు నల్లమిల్లి రామకృ ష్ణారెడ్డి దంపతులు ఆది వారం ఉదయం ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అధికా రులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకులుగా స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పనికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలు అందించారు. దేవాలయ డిప్యూటీ ఈవో బాబురావు స్వామివారి జ్ఞాపకం అందించారు. ఈ క్రమంలో ఆలయ సూపరింటెండెంట్ రమణ రాజు సిబ్బంది ఉన్నారు.

## కొండాలమ్మ అమ్మవారి కుంభంలో దేశం నేత కొల్లు



**నర్సాపురం, మేజర్న్యూస్ :** పట్టణంలో ఆదివారం కొండాల మ్మ అమ్మవారి ఆలయంలో కుంభం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు, ఆధ్యాత్మికవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి కొల్లు పెద్దిరాజు ప్రత్యేక పూజలు చేశారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు

**7 మద్యం సీసాలు స్వాధీనం**



**పాలకొల్లు ,మేజర్న్యూస్:** ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ స్టేషన్ ఆదివారం నిర్వహించిన దాడులలో ఆచంట మండలం, కోడేరు గ్రామంలో బి.సుబ్బారావును అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు . ఈ దాడులలో ఎస్ఐ జి.రఘు సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు.

# గొప్ప త్యాగశీలి పొట్టి శ్రీరాములు

**ఆయన త్యాగాలు భావితరాలకి ఆదర్శం : ఎమ్మెల్యే డాక్టర్ కామినేని**



**కైకలూరు, మేజర్‌న్యూస్:** స్థానిక కైకలూరులో షణ్ముఖ మినీ ఫంక్షన్ హాల్ నందు అమరజీ పొట్టి శ్రీరాములు 124 వ జయంతి సందర్భంగా ఆ మహానీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ కోసం తెలుగు ప్రజల గౌరవం కోసం 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మనకి అందించినటువంటి గొప్ప త్యాగశీలి పొట్టి శ్రీరాములు అలాంటి వారిని వారు చేసిన త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ మన భావితరాలకు తెలియచేయాలి అన్నారు. తెలుగువారికి సరైన గుర్తింపు లేని సమయంలో మద్రాసి పాలనలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం మద్రాసులో 1952 అక్టోబర్ 19న సాంబమూర్తి ఇంట్లో నిరాహార దీక్ష ప్రారంభించారని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాని నెహ్రూ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల దీక్ష ప్రారంభించిన 56 రోజులు తర్వాత 1952 డిసెంబర్ 15న అమరులయ్యారని అన్నారు. దీని ఫలితంగా ఆంధ్రాలో అనేక ప్రాంతాల్లో అల్లర్లు హింస చెలరేగే అన్నారు. నెల్లూరులోని మూలపేటలో ఉన్న వేణుగోపాలస్వామి ఆలయంలోకి దళితులు ప్రవేశించటానికి నిరాకరిస్తే శ్రీరాములు నిరాహార దీక్ష చేపట్టారు ఫలితంగా దళితులు ఆలయ ప్రవేశ హక్కులను సాధించింది. ఆయన 1901 మార్చి 16 నెల్లూరు లోని పడమటి పల్లిలో జన్మించారు 1952 డిసెంబర్ 15న అమరులయ్యారు. తెలుగుజాతి కోసం ఆయన ప్రాణ త్యాగం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొల్లి బాబి, బలే యేసు రాజు, పూల రాజి, అడవి వెంకట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పొట్టి శ్రీరాములు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకుని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ శ్రీరాములు భారత స్వాతంత్ర్య సమరయోధుడు,మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరించిన గొప్ప నాయకుడు. ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడు. తెలుగువారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేశారు. పొట్టి శ్రీరాములు చేపట్టిన నిరాహార దీక్ష 58 రోజులు కొనసాగింది. దీని ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది. 1953లో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిందని పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో ఎస్పి సార్ సిసి అబ్దుల్ అలీమ్,ఆర్ఐ పవన్ కుమార్ , కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్ ,ఎస్సై రాజా రెడ్డి ,ఆర్ఎస్ఐ భాస్కరరావు,పోలీస్ సిబ్బంది, ప్రధాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పంగిడిగూడెం హైస్కూల్‌లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర




**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని పంగిడిగూడెం హైస్కూల్ లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. పాఠశాల ప్రార్థన సమావేశంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసారు. హెచ్ఎం విద్యార్థుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనదేనని, అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఒకసారి వినియోగించి పారేసే ప్లాస్టిక్)వస్తువులపై అవగాహన కలిగి ఉండాల న్నారు. అనంతరం విద్యార్థులు పాఠశాల పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలు నాటారు.ఈ కార్యక్రమ సమన్వయకర్తగా తెలుగు పండిట్ పెద్దిరాజు మాస్టర్ వ్యవహరించారు. ఉపాధ్యాయులు శారద, మస్తాన్ బిబి, పద్మమహాలక్ష్మి, సీతామహాలక్ష్మి,మల్లయ్య, శారద, రమేష్, కుమారస్వామి, ప్రభాకర్, రాంబాబు,ఉషాదేవి, జయలక్ష్మి, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# 21 నుంచి లేసు ట్రేడ్ సెంటర్లో హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్ పో

**ఈపీసీహెచ్ దక్షణాది రాష్ట్రాల సంచాలకులు తులసీరావు**




**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:** ఈనెల 21 నుండి 25 వరకు రుస్తుం బాధలోని ఇంటర్నేషనల్ లెస్ ట్రేడ్ సెంటర్లో హ్యాండీక్రాఫ్స్ ఎక్స్పో నిర్వహి ంచనున్నట్లు ఈపీ సిహెచ్ దక్షిణాది రాష్ట్రాల సంచాలకులు కలవకలను నాగ తులసీరావ్ తెలిపారు. ఆదివారం లేస్ ట్రేడ్ సెంటర్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.హస్తకళలను ప్రోత్సహించటం, మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఈ ఎక్స్పో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐదు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో లేసు అల్లికలే కాకుండా చేతి వృత్తులకు సంబంధించిన అనేక రకాల వస్తువులు ప్రదర్శన జరుగుతుందన్నారు. 12 సంవత్సరాల క్రితం ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కేంద్ర ప్రభుత్వం హస్తకళలను ప్రోత్సహించేందుకు ముందుకు వస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన70 మంది ప్రతినిధు లు ప్రదర్శిస్తారని, వీరందరికీ ఉచిత వసతి, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా ఇప్పటికే ప్రచారం చేసామని, హైదరాబాద్, విశాఖపట్నం, తదితర అనేక చోట్ల హోర్డింగ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఢిల్లీ జ్యువలరీ ,జమ్మూ కాశ్మీర్ టుకి పెయింటింగ్ ,ఉత్తర్ ప్రదేశ్ మెటల్ క్రాఫ్ట్ ,గుజరాత్ స్టోన్ క్రాఫ్ట్ ,హర్యానా వుడ్‌కార్వింగ్, కర్ణాటక వుడెన్ టాయ్స్, రాజస్థాన్ లక్క బ్యాంగిల్స్ ,మీనాక్షి జ్యువలరీ, ప్రదర్శనతో పాటు అమ్మకాలు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆర్డీవో దాసిరాజు, స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, రాజోలు ఎమ్మెల్యే ప్రసాద్ తదితరులు హాజరవుతారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేష్ సింగ్,ఈపిసిహెచ్ డిప్యూటీ డైరెక్టర్ ,లేస్ ఎక్సపోర్టర్ మెంబెర్స్ కలవకొలను తాతాజీ అడ్డగళ్లబాబు, కలవకొలను రాజీవ్, కలవకొలను సాంబ మూర్తి, తండాల నటేష్ , మాదాసు గిరి, దేవి మూర్తి,కావాలి నాని, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ప్రసంగంతో క్యాడర్లో నూతన ఉత్తేజం .. చాగంటి



**నరసాపురం, మేజర్‌న్యూస్:** ఈనెల 14న పిఠాపురంలో నిర్వహిం చిన జనసేన ఆవిర్భావ సభలో పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చేసిన ప్రసంగం పార్టీ క్యాడర్లో నూతన ఉత్తేజం నిం పిందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగ ంటి మురళీ కృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన కార్యాల యంలో సూర్యప్రతినిధితో మాట్లాడారు. జయ కేతనం సభకు ఊహించిన దాని కంటే అధిక సంఖ్యలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారన్నారు. పవన్ అభిమానులతో పాటు మెగాస్టార్ చిరంజీవి అభిమానులు కూడా పెద్ద ఎత్తున హాజరై నట్లు తెలిపారు. అంత భారీగా అభిమానులు హాజరైనప్పటికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాంస్కృతిక కార్యక్రమాలు, బహిరంగ సభ నిర్వహించటం గర్వించదగ్గ విషయం అన్నారు. పార్టీ ఏర్పడి 14 సంవత్సరాలయిన సందర్భంగా అధినేత పవన్ కళ్యాణ్ క్యాడర్ను ఉత్తేజపరిచే ప్రసంగం చేశారని అన్నారు. ఐదేళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ కు రాజకీయ పరిణితి లేదని అనేకసార్లు మాట్లాడారని, వారి వ్యాఖ్యలను తిప్పి కొట్టే విధంగా పవన్ మాట్లాడారన్నారు. కూటమి ప్రభుత్వంలో జనసేన పోషిస్తున్న పాత్ర ఆమోగమైనదని, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. నాగబాబు చెప్పినట్లు మరో 20 ఏళ్లు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగుతుందని మురళీకృష్ణ అన్నారు. సభ నిర్వహణతో పార్టీ క్యాడర్, నాయకులపై మరింత బాధ్యత పెరిగిందని రాబోయే కాలంలో పార్టీని మరింత పటిష్ట పరిచేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.

## వీరభద్రస్వామి వారి చల్లనిచూపుతో ప్రజలు ప్రశాంతంగా ఉండాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** వీరభద్రస్వామివారి చల్లనిచూపుతో లోకమంతా ప్రశాంతంగా భాసిల్లాలని ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. 48వ డివిజన్‌లో వీరుళ్ళ పండగలో భాగంగా ఆదివారం జరిగిన వీరభద్ర స్వామివారి కొలుపులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే చంటి. భక్తిపూర్వకంగా ఘటాలను ధరించి, కొంతదూరం ఊరేగింపులో ముందుకు నడిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక జీవనమే మానసిక ఉన్నతికి మార్గమని పేర్కొన్నారు. ఆనాధిగా వస్తోన్న సంస్కృతీ, సంప్రదాయాలను నేటికి అనుసరిస్తూ, వాటిని పరిరక్షిం చడం ఎంతో అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జ్ ఆర్నేపల్లి తిరుపతి, నాయకులు మనోజ్, వెంకటేష్, సతీష్, వాసు, సోమేష్,సాయి కుమార్, గణేష్,శేష పవన్,బాబ్జీ,కేశవ,రేణు, శేషు, నాగు,శివ పాల్గొన్నారు.

## లచ్చిగూడెంలో అవార్డు గ్రామసభ



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లచ్చి గూడెం గ్రామం పోలవరం ముంపు గ్రామం కావడంతో ఆ గ్రామంలోని ఇంటి విలువలకు సంబంధించి (స్ట్రక్చర్ వేల్యూ) అవార్డు గ్రామసభ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు యూనిట్ 2 వారి ఆధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని స్థానిక తాసిల్దార్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కార్పొరేషన్‌లో కలిసిన పంచాయితీల్లో 60 శాతం పైగా రోడ్లు నిర్మాణం





**– శాసనసభ్యులు బడేటి చంటి, మేయర్ నూర్జహాన్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్పొరేషన్‌కి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులు 77 లక్షల రూపాయలతో నిర్మించనున్న రెండు రోడ్లకు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదివారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బడేటి చంటి మాట్లాడుతూ ఎన్నికల్లో తాను ఈ ప్రాంతంలో తిరిగినప్పుడు రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని ఇచ్చిన మాట ప్రకారం వంగాయగూడెం క్యాన్సర్ హాస్పటల్ ఎదురుగా ఉన్న పోలీస్ కాలనీ రోడ్డుకు 15వ ఆర్థిక సంఘం నిధులు 42 లక్షల రూపాయలు కేటాయించి బీటీ రోడ్డు నిర్మిస్తున్నా మన్నారు. అదేవిధంగా 20వ డివిజన్ మినీ బైపాస్ రోడ్డులో గ్రీన్ సిటీకి ఎదురుగా సత్రంపాడు మెయిన్ రోడ్డును కలుపుతూ ఉన్న రోడ్డు 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డుగా నిర్మించడానికి ఆదివారం శంకుస్థాపన చేశామన్నారు. ప్రజలు ఎటువంటి సమస్యలతో తన వద్దకు వచ్చిన వారి ఇబ్బందులు తెలుసుకొని అవి తీర్చుతున్నామన్నారు. నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ శాసనసభ్యులు బడేటి చంటి నగరంలో పర్యటించినప్పుడు ప్రజల అభ్యర్థన మేరకు శాసనసభ్యులు వారి ఆదేశాలతో వన్ టౌన్ టూ టౌన్ ప్రాంతంలో మున్సిపల్ జనరల్ ఫండ్స్ నుండి సిసి,బీటీ రోడ్లను నిర్మించామన్నారు. ఈకార్యక్రమంలో కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు,మున్సిపల్ ఎంఈ సురేంద్రబాబు, డీఈలు రజాక్, కొండలరావు ఏఈలు సాయి,సంధ్య,కార్పొరేటర్లు గూడూరి ఆదిలక్ష్మి ప్రసాద్,దారపు అనూష తేజ, ఎర్రంశెట్టి నాగబాబు,తెలుగుదేశం నాయకులు కప్ప ఉమామహేశ్వరరావు,తెర్లి వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు ఆకుల ప్రసాద్,క్లస్టర్ఇన్‌ఛార్జ్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు,నున్నా ఆంజనేయులు,కస్తూరి తేజశ్రీ,మీసాల సతీష్, డొక్కు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**– ప్రారంభించిన ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ**





**కైకలూరు, మేజర్ న్యూస్,** స్థానిక మెడికేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో బిగ్ టీవీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఉచిత మెగా మెడికల్ క్యాంపు ప్రారంభించి శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుపేదలకు వైద్యం అందించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించటం చాలా గొప్ప విషయం అని ప్రతి ఒక్కరూ ఈ వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం నందు గుండె డాక్టర్ కాగితపు కృష్ణచంద్, ఇతర డాక్టర్లు రోగులను పరీక్షించి ఉచితముగా ఈసీజీ, ఇ కో, షుగర్, బిపి, వ్యాధులకు మందులను అందజేశారు. ఉచితంగా మెగా మెడికల్ క్యాంపు పెట్టి పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న మెడికేర్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ నాగరాజు ని అభినందించి,వీరు చేస్తున్న వైద్యాన్ని ప్రసారం చేసిన బిగ్ టీవీ వారికి అభినందనలు తెలియజేశారు. ఎన్నడు లేని విధంగా బిగ్ టివి వారు కొత్త వరువాడని ఎన్నుకొని చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆయన అభినందనలు తెలియజేశారు.

## జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి.. సిపిఎం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని రుస్తుం బాధ పంచాయతీ మంగళ గుంటపాలెంలో ఉన్న జగనన్న కాలనీలో మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇళ్ల స్థలాలకు కేటాయించిన స్థలంలో పది ఎకరాలను పూడిక చేసి 630 గృహాలను నిర్మాణం చేపట్టిందన్నారు. ఈ స్థలాలలో సుమారు 50 కుటుంబాలు గృహాలను పూర్తిస్థాయిలో నిర్మాణ చేసుకుని నివాసం ఉంటున్నరన్నారు.కానీ ఆ కుటుంబాలకు త్రాగడానికి మంచి నీళ్ల సదుపాయం లేక సుదీర్ఘ ప్రాంతాల నుండి నీరు తెచ్చుకునే దుస్థితి నెలకొందని అన్నారు. వర్షాకాలం వస్తే రోడ్లు బాడీ బంద బురదతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాణ్యమైన విద్యుత్ వైర్లను ట్రాన్స్ ఫార్మలను ఏర్పాటు చేయని కారణంగా వైర్లు తెగి, ట్రాన్స్ఫార్మర్ లు పాడై వీధిలైట్లు లేక కాలనీ చీకటిమయంగా మారిందని స్థానికులు వాపోయారని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మంచిలి నీలకంఠం, నోముల కొండ, బూడిద జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యడవల్లిలో పిచ్చికుక్క స్వైరవిహారం



**లింగపాలెం,మేజర్ న్యూస్ :**లింగపాలెం మండలం యడవల్లి గ్రామంలోపిచ్చికుక్క స్వైరవిహారం చేస్తూ ముగ్గురు చిన్న పిల్లలను కరిచినట్లు గ్రామస్తులు తెలిపారు. పగలు రాత్రి అని తేడా లేకుండా పిల్లలు పెద్దలు ఏసమయం లో బయటకు రావాలన్నా భయం భయంగా ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని తిరగవలసి వస్తోందని, అంతేకాకుండా గ్రామంలో కుక్కలు గుంపులు గుంపులుగా వీధులలో తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఈ విషయంపై వెంటనే స్పందించి భారీ అనర్థాలు జరగకముందే తగు చర్యలు చేపట్టవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉద్యాన విశ్వవిద్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఘనమైన నివాళులర్పించింది. వెంకట్రామన్నగూడెం లోని ఉద్యాన విశ్వవిద్యాలయం, పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. కె .గోపాల్, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేసిన మహోన్నతమైన ఆత్మ త్యాగం వెలకట్టలేనిది, చరిత్ర లో ఎన్నటికీ నిలిచి ఉండేది. రాబోయే తరాలకు ఆయన ఔన్నత్యం, త్యాగం, దేశభక్తి వంటి గొప్ప గుణాలు తెలిసేలా అధ్యాపకులు విద్యార్థులతో మాట్లాడుతూ ఉండాలని ఉపకులపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా. బి . గోవిందరాజులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు శ్రీయుతులు కిరణ్, శ్రీనివాస్, ఆదిత్య, రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అభయ హస్తం సీఎం సహాయ నిధి

**- 39 మంది లబ్ధిదారులకు రూ 46 లక్షల 28 వేల,610 అందజేత**

**- 5 నెలలో 72 మందికి 80 లక్షలు అందించాం : ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం,మేజర్ న్యూస్ :** పేదలకు అభయ హస్తం సీఎం సహాయ నిధి అని,బాధిత కుటుంబాలకు ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 39 మంది లబ్ధిదారులకు రూ 46,28,610ల చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఆపద సమయాల్లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని, మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందొచ్చనని అన్నారు. ఇప్పటి వరకు 5 నెలల్లో 72 మందికి రూ 80,98,251 ల చెక్కులను భీమవరం నియోజకవర్గంలో అందించామని అన్నారు. కార్యక్రమంలో టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, పొత్తూరి బాపిరాజు, చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, ఎంపీటీసీ యాళ్లబండి ఇందిరా, పడమటి రామకృష్ణ, కొప్పినిడి శ్రీనివాస్, అడ్డాల శ్రీరామ్మూర్తి, ఆకుల బాల రాజు, గుసిడి సూరిబాబు, చెరుకువాడ సతీష్, యాతం రామ కృష్ణ, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## అమ్మవారి పూజలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్





**పెంటపాడు, మేజర్ న్యూస్:** పెంటపాడు వెలమపేట వద్ద ఉన్న గౌరీ దేవి అమ్మవారి ఆలయం పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన ఆలయ నిర్మాణం యంత్రం విగ్రహావిష్కరణ శిఖర, ధ్వజస్తంభం, శివలింగం, ఆంజనేయ పరివార దేవత ప్రతిష్ట జరుగుతున్న ఈ సమయంలో బొలిశెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు జరుగుతున్న కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు తన అందిస్తానని బొలిశెట్టి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ముఖ్య నాయకులు దాసరి అప్పన్న, కిలపర్తి వెంకట్రావు మరియు అమ్మవారి మాల ధర్నా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అలరించిన హేలాపురి సంగీత వైభవం





ఏలూరు,మేజర్ న్యూస్ : వైఎంహెచ్ఏ 121 సంవత్సరాల మహోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఉత్సవాలలో భాగంగా హిందూ యువ జన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఏలూరు వై.ఎం.హెచ్.ఏ.ఏసి హాలులో డా.గుడిపాటి లలిత నిర్వహణలో హేలాపురి సంగీత వైభవం సంగీత ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది.ముందుగా సంస్థ సభ్యులు మరి కళాకారులచే జ్యోతి ప్రకాష్ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. తదుపరి ఏర్పాటు ఏర్పాటుచేసిన సంగీత కార్యక్రమంలో స్థానిక కళాకారులు ఆలపించిన త్యాగరాజ అన్నమాచార్య శాస్త్రీయ కీర్తనలు ఆద్యాంతం సంగీత కళా ప్రియులను మంత్ర ముగ్ధులు చేసినవి.ఏలూరు కి చెందిన గాయనీ,గాయకులు సౌత్రామణి,శ్రావ్య సుబ్బలక్ష్మి,వరలక్ష్మి శ్రావణి,సుభద్ర, పార్వతీ రామచంద్రన్, వి.రామలక్ష్మి, కె.మాధవి, డి.శైలజ,కె.రాజేశ్వరి, ఎం.భామామణి, ఎం.శ్రీవల్లి,ఎం. శ్రీలాస్య, ఎం.వాణిశ్రీ, టి.సూర్యపద్మకుమారి, వి.జయలక్ష్మి, జి.శిరీష,టి.ఝాన్సీలక్ష్మి, సీహెచ్.ఎస్.కె. ప్రణవి,యు.శతాక్షి, టి.వాణి,జి.లలిత వారు ఆలపించిన సంగీత కృతులు సంగీత ప్రియులని తన్మయత్వంలోకి తీసుకెళ్లాయి. ఈ కార్యక్రమంలో వైఎంహెచ్ ఏ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి కెవి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఇరదల ముద్దుకృష్ణ, కోశాధికారి కానాల బాల వెంకట రమేష్, కార్యనిర్వాహక కమిటీ ఉపాధ్యక్షులు బివి సుబ్రహ్మణ్యేశ్వరరావు ప్రధాన కార్యదర్శి మజ్జి కాంతారావు, సంయుక్త కార్యదర్సులు కేబి రావు,ఎల్ వెంకటేశ్వరరావు(ఎల్విఆర్),సభ్యులు డాక్టర్ లంకా వెంకటేశ్వర్లు, కడియం ప్రసాద్ బాబు,ఎం సూర్యనారాయణ యాదవ్,ఏ పార్వతీ రామచంద్రన్, ఏ జయలక్ష్మి,డాక్టర్ గుడిపాటి లలితా శర్మ,టి లోకేశ్వం రావు పచ్చ కృష్ణానందరావు,ఉప్పు శ్రీకృష్ణ, పిలగల కొండలరావు, శలా రాజాబాబు ఇరదల పద్మావతి, ఎన్జీవీబీ స్వామి తల్లాప్రగడ సుబ్బారావు పోతునూరి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# వైస్ ఛాన్సలర్ ప్రసన్న శ్రీ ని సన్మానించిన ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్

**రాజమండ్రి/ ఏలూరు, మేజర్ న్యూస్ :** అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉప కులపతి సాతుపాటి ప్రసన్న శ్రీ ని ఆదివారం రాజమండ్రిలోని ఆమె నివాసంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రసన్న శ్రీ వారి జీవితంలోని ముఖ్య భాగాన్ని విభిన్న రూపాల్లో ఆదివాసులకు సేవలు అందిస్తూ ఆదివాసి తెగలకు చెందిన 19 భాషలకు లిపిలను (అక్షరాలను) కనుగొన్నారని ఉద్ఘాటించారు. వారు విద్యాపరంగా సమాజానికి అందించిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం రాష్ట్రపతి ద్వారా నారీ శక్తి అవార్డును, వివిధ స్వచ్ఛంద సంస్థలు - ప్రభుత్వ వ్యవస్థలు 40 కి పైగా అవార్డులు ఇచ్చాయని అన్నారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశం కూడా అవార్డుతో ప్రసన్న శ్రీ నిగౌరవించిందన్నారు.వారు ఆంధ్ర యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న కాలంలో వివిధ అంశాలకు సంబంధించి 145 పరిశోధనా వ్యాసాలను సమర్పించారని తెలియజేశారు. ప్రతిభావంతురాలైన ప్రసన్న శ్రీ కి వైస్ ఛాన్సలర్ గా ఆంధ్రప్రదేశ్ అవకాశం కల్పించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గంటిమళ్ళ సత్తిబాబు మాట్లాడుతూ ప్రసన్న శ్రీ ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ తోటి ఆదివాసులపై మమకారాన్ని,అభిమానాన్ని చూపిస్తూ,ఎంతో గౌరవిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఎలుబూడి



శ్రీనివాసరావు,సంఘ నాయకులు హుబియా నాయక్,సర్సిఆర్ రెడ్డి కళాశాల అధ్యాపకురాలు చంద్రమౌళి నాగ మహాలక్ష్మి ,కన్నూరి సతీష్ బాబు,వంతం సత్తిబాబు,దేవ రాఘవేంద్రన్ ,ప్రియదర్శిని,సరళా ఇవాంజిలిన్,తదితరులు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సన్మానాన్ని స్వీకరించిన వైస్ ఛాన్సలర్ ప్రసన్న శ్రీ మాట్లాడుతూ ప్రతిరోజుతోటి ఆదివాసి అధికారులు - ఉద్యోగులు , విభిన్న వర్గాలకు చెందిన సామాజికవేత్తలుఆమెను గుర్తించి వందలాది మంది ఆమె వద్దకు విచ్చేసి సన్మానించి, అభినందనలు తెలియజేయడం పట్ల ఈ వేదిక ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతటి గుర్తింపుని, గౌరవాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి ఆదివాసి ఉద్యోగుల సంఘం సమక్షంలో మరొకసారి ప్రసన్న శ్రీ కృతజ్ఞతలు తెలిపారు.

# లోసరిలో రూ.3.15 కోట్లతో సబ్ స్టేషన్‌కు భూమి పూజ





**- ఇక శివారు గ్రామాల్లో విద్యుత్ ఓల్టేజ్ సమస్యలు పరిష్కారం**
**: ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం,మేజర్ న్యూస్ :** శివారు గ్రామాల్లో ఇక విద్యుత్ ఓల్టేజ్ సమస్యలు ఉండవని, వాటి పరిష్కారానికే 33/11కేవీ సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం లోసరి గ్రామంలో రూ 3 కోట్ల 15 లక్షలతో 33/11కేవీ సబ్ స్టేషన్ కు ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఈ ఉప కేంద్రంతోలో వొల్టేజి సమస్య నిర్మూలన,అంతరాయం లేని విద్యుత్ సరఫరా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతాయని, బర్రివానిపేట, దొంగపిండి,గరివిడిదిబ్బ,గూట్లపాడు, కొత్త పూసలమర్రు,లోసరి,తోకతిప్ప, నాగేంద్రపురం, నాగిడిపాలెం గ్రామాలు ఎంతో లబ్ధి పొందుతాయని అన్నారు.

3830 గృహ విద్యుత్ వినియోగదారులు, 242 వాణిజ్య విద్యుత్ వినియోగదారులు, 86 వీధి లైట్లు, రక్షిత మంచినీటి పథకం స్కూల్స్, వివిద దేవాలయాలు, 345 వ్యవసాయ ఆక్వా కనెక్షన్లు, 1 హై టెన్సన్ పరిశ్రమలకు ఈ ఉప కేంద్రం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు, ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలరాజు





**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** కామవరం గ్రామ మన్యం పరిధిలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన శాసనసభ్యులు చిర్రి బాలరాజు,జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, సీనియర్ నాయకులు కృష్ణ, ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ బుచ్చి రాజు,ఆలయ కమిటీ,స్థానిక సర్పంచ్, మండల నాయకులు,కార్యకర్తలు భక్తులు భారీగా పాల్గొన్నానీ మ్రొక్కులు చెల్లించారు.

## 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** సోమవారం నుంచి మండలంలో ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినవని మండల విద్యాధికారి నెంబర్ 1 శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని 6 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుత సంవత్సరం ఒక పరీక్ష కేంద్రం అదనంగా వచ్చిందని, దీనిని భీమడోలు శ్రీ చైతన్య క్యాంపస్ లో ఏర్పాటు చేశామన్నారు. మండల వ్యాప్తంగా 1164 మంది పరీక్షలకు హాజరు కావలసి ఉందన్నారు. వీరిలో 979 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా, మిగిలిన వారు సప్లమెంటరీ పరీక్షలు రాసే వారన్నారు. ఇక పరీక్షా కేంద్రాల వారీగా పొలసానపల్లి లో 138 ,భీమడోలులో 274, పూళ్ళలో 180 ,గుండుగొలనులో 250, ఆగడాల లంకలో 126 ,భీమడోలు చైతన్య విద్యాలయంలో 143 మంది పరీక్షలను రాయనున్నట్టు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం 54 మంది ఇన్విజిలేటర్ల నియామకం జరిగిందన్నారు ఒక్కొక్క పరీక్ష కేంద్రానికి ఇద్దరు అధికారులను పర్యవేక్షణ అధికారులుగా పనిచేస్తారని ఆయన తెలిపారు.

## పిసా చట్టంపై శిక్షణా తరగతులు



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతమైన కుక్కునూరులో గతంలో పేసా చట్టంపై ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఎన్నికల్లో గెలుపొందిన వారికి శనివారం మండల కేంద్రంలో పిసా చట్టంపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ బుజ్జి బాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో పిసా చట్టం చాలా విలువైనదని ఈ పీసా చట్టం 1996 లో ఏర్పాటు చేయటం జరిగిందని కొన్ని వేల సంవత్సరాల నుండి అడవులలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్న వారిని గిరిజనులు లేదా ఆదివాసీలు అని అంటారని రాజ్యాంగం ప్రకారం వారిని షెడ్యూల్డ్ ట్రైబ్ ఎస్టిగా రాష్ట్రపతి ప్రకటిస్తారని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇలా ప్రకటించబడిన గిరిజన తెగలు సుమారు 34 ఉన్నాయని భారత రాజ్యాంగంలో ఐదు, ఆరు వ షెడ్యూల్ లో వీటిని గుర్తించారని గిరిజనులు ఉండే ప్రాంతాలను షెడ్యూల్ ఏరియాలు అని అంటారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో నరసింహారావు రిసోర్స్ పర్సన్ ఏడుకొండలు,ధర్మ గోవింద్ నాగబాబు వెలుగు ఏపీఎం భానుమతి గ్రామ మహిళ సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పాతూరుకు తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు



భీమడోలు,మేజర్ న్యూస్ : సూరప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పాతూరు ఆవాస ప్రాంతానికి ఏర్పడిన తాగునీటి సంక్షోభానికి పంచాయితీ పాలకవర్గం చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. ఈ విషయమై గ్రామ సర్పంచ్ వెజ్జు బాలాజీ, పంచాయతీ కార్యదర్శి టి. ముత్తయ్య గ్రామపంచాయతీ పాలకవర్గం సహాయ సహకారాలతో భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి, పంచాయతీ విస్తరణ అధికారి ఎ.సుందరి చొరవతో చేపట్టిన కార్యక్రమాన్ని పలువురు అభినందించారు. 1400 జనాభా గల పాతూరు ఆవాస ప్రాంతానికి తాగునీటి కోసం అందుబాటులో ఉన్న చెరువు ఒక్కటే ఆధారం. దీనికి అనుబంధంగా ఆవాస ప్రాంతంలో రక్షిత మంచినీటి సరఫరా పథకం అందుబాటులో ఉంది. సుమారు 20 సంవత్సరాల క్రితం స్వచ్ఛంద సంస్థ శాంతి దాత( వరల్డ్ విజన్ ఆఫ్ ఇండియా) చెరువును త్రవ్వారు. దాని బాధ్యతలను గ్రామపంచాయతీకి అప్పగించారు. స్పందించిన గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శి సమస్యను పంచాయతీ పాలకవర్గ దృష్టికి తెచ్చారు. వారి అనుమతితో చెరువు పూడిక కార్యక్రమాన్ని చేపట్టారు. దీనితో చెరువు తాగు నీటి సామర్థ్యం నిల్వ మూడు నుంచి నాలుగు రెట్లుగా పెరిగింది.

ఫలితంగా నాలుగు నెలలపాటు ఏకధాటిగా తాగునీటిని సరఫరా చేసే పరిస్థితికి ప్రస్తుతం చెరువు చేరుకొంది. అభివృద్ధి పరిచిన చెరువులోనికి ఆదివారం నీటిని విడుదల చేసే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు వెజ్జు నాగేశ్వరరావు,ఎం కృష్ణకుమారి, ఎ.విజయ కుమారి, షేక్ ఖాజాబీ పాల్గొన్నారు.

### పేకాట శిబిరంపై దాడి : 20వేలు స్వాధీనం - ఇద్దరు అరెస్టు



పెదపాడు,మేజర్ న్యూస్: పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పెదపాడు ఎస్ఐ కట్టా శారద సతీష్‌కి రాబడిన సమాచారం మేరకు పెదపాడు గ్రామంలో పేకాట శిబిరముపై దాడులు నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని, వారి వద్ద నుండి 20వేల 300 రూపాయలను స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ కట్ట శారద సతీష్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,ఎవరైనా పేకాటలు గాని కోడిపందాలు గానీ నిర్వహిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అసాంఘిక కార్యకలాపాలలో సమాచారాన్ని 9440796637 కు గాని డయల్ 112కు సమాచారం అందించాలని సమాచారా అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

## కరెంటు తీగలు తెగిపడి గడ్డివాము దగ్ధం



కామవరపుకోట,మేజర్ న్యూస్: కామవరపుకోట బోరంపాలెం రోడ్డులో వాటర్ ట్యాంక్స్ సమీపంలో కరెంటు తీగలు తెగిపడి ఆదివారం గడ్డి వాము దగ్ధమైనట్లు బాధితులు మారం మధు తెలిపారు. ఈ అగ్ని ప్రమాదంలో లక్ష రూపాయలు నష్టం వాటిల్లిందని మధు తెలిపారు. కరెంటు సర్వీస్ లైన్ తీగలు లూజ్ కండక్ట్ కారణంగా తెగిపడ్డాయని ఆయన తెలిపారు. తీగలు తెగిపడిన సమయంలో మనుషులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని ఆయన పేర్కొన్నారు. నష్టపరిహారం అందజేయాలని కోరారు. జంగారెడ్డిగూడెం ఫైర్ స్టేషన్ వారు మంటలను అదుపులోకి తెచ్చారు.

## ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర



కుక్కునూర్,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛంద్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతినెల 3వ శనివారం రాష్ట్రం మొత్తం నిర్వహించాలని వారి సంకల్పం అందులో భాగంగా మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది మండల రిసోర్స్ కోఆర్డినేటర్ రమేష్ గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా కమ్మరిగూడెంలోని మరుగుదొడ్డు లేని వారికి మరుగుదొడ్లకు మార్కింగ్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ వీరస్వామికి వాక పంచాయతీ సర్పంచ్ మడివి రాజులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రకాష్ హెల్త్ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు 6 శక్తి టిమ్‌లు ఏర్పాటు




ఏలూరు,మేజర్ న్యూస్: 6 శక్తి టీం లను ఏలూరు టౌన్, ఏలూరు సబ్ డివిజన్ జంగారెడ్డి గూడెం సబ్ డివిజన్, పోలవరం సబ్ డివిజన్ ,నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు మహిళలు,చిన్నారుల రక్షణకు శక్తి టీంలు ఏర్పాటు చేశారు. జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు ఆరుగురు సభ్యులతో ఆరు బృందాలుగా 36 మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు చేశారు. జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ మహిళలు,చిన్నారులకు భద్రతే లక్ష్యంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా జిల్లాలో శక్తి టీమ్స్‌ను జిల్లా పోలీసు కార్యాలయం వద్ద శక్తి టీం సభ్యులను జెండా ఊపి ప్రారంభించారు.క్రొత్తగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్‌తో జిల్లా పోలీసు కార్యాలయంలో మమేకమై, వారు నిర్వర్తించే విధులు, చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో మహిళల పట్ల ఎటువంటి దాడులు,అఘాయిత్యాలు,వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను జిల్లాలో ఏర్పాటు చేసామని అన్నారు.ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో నిఘా ఉంటుందని, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారని సూర్య చంద్రరావు అన్నారు. ఈ టీమ్స్‌లో ఎస్సై నేతృత్వంలో ఇద్దరు మహిళా సిబ్బంది,ముగ్గురు కానిస్టేబుళ్లు మొత్తం ఆరుగురు సభ్యులు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు ఎస్సైలు ,సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఎఫ్ఎల్‌పి కంపెనీ సౌజన్యంతో 10 విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదివితే పరీక్షల్లో అత్యున్నత ఫలితాలు పొందగలరని విద్యార్థులంతా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని ఐఎఫ్ ఎల్ పి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వీరంకి శ్రీరాములు పిలుపునిచ్చారు. ఆదివారం వంకవారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్లు,పేడ్, పెన్ను ల సెట్టు, జామెంట్రీ బాక్స్, స్కేలు, పెన్సిల్ లను వీరంకి శ్రీరాములు సౌజన్యంతో అందజేసినారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం, కంపెనీ సభ్యులు బొంతు నాగరాజు, అరగంటి శ్రీనివాస్ రెడ్డి, వేదులజనార్ధన్‌రావు,సత్యాలవెంకటలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి





ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల సమీపంలో రైల్వే ట్రాక్ పక్కన మృతదేహం లభ్యం అయింది. అనుమానాస్పద స్థితిలో మరణించాడు. రైలు ఢీకొని మృతి చెందాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు పెదవేగి మండలం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకులో ఓ‌ఈటీగా పనిచేస్తున్న నవీన్ సాగర్ (41)గా గుర్తించారు. సత్రంపాడు సౌభాగ్య లక్ష్మి గుడి సమీపంలో నివాసం ఉంటున్న మృతుడు నవీన్ సాగర్ కుటుంబం. ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహానికి సంబంధించి పూర్తి వివరాలు సేకరిస్తున్న ఏలూరు త్రీ టౌన్ సిఐ కోటేశ్వరరావు, సిబ్బంది.

## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే మద్దిపాటి





ద్వారక తిరుమల, మేజర్ న్యూస్: ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయానికి శనివారం ఉదయం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు విచ్చేశారు. ఆయనకు ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో తూర్పు గోపురం వద్ద నుండి స్వాగతం పలుకుగా స్వామి అమ్మవాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయము మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష ప్రసాదాలను అందించారు. దేవాలయ ఈఓ ఎన్‌విఎస్ ఎన్ మూర్తి స్వామి వారి జ్ఞాపకను అందించారు. ఈ క్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

### ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు



ఏలూరు,మేజర్ న్యూస్ : ప్రత్యేక రాష్ట్ర ఆశయ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర జీవి పొట్టి శ్రీరాములు అని ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి అన్నారు. స్థానిక డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం వట్లూరు నందు పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ ఆంధ్రదేశం కోసం ప్రాణం అర్పించిన పొట్టి శ్రీరాములను స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మానవతకు శీతలీకరణ శవపేటిక అందజేత





**భీమడోలు,మేజర్ న్యూస్ :** స్వచ్ఛంద సంస్థ మానవత భీమడోలు శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో దాతలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావటం అభినందనీయమని, పొలసానిపల్లి గ్రామ సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన అన్నారు. శాఖ పరిపాలన కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దాతల సహకారంతో సమకూర్చిన సుమారు రూ.65 వేల విలువ గల శవాలను భద్రపరిచే శీతలీకరణ యంత్రం(ఫ్రిడ్జ్)ను సర్పంచి దంపతులచే శాఖ కార్యవర్గ సభ్యులు స్వీకరించారు. దాతలలో ఒకరిగా వ్యవహరించిన సర్పంచ్ దంపతులు తమ అత్తమామలు, తల్లితండ్రులు షేక్ కరీముల్లా, సమీమున్నీసా బేగం జ్ఞాపకార్థం కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. ఇతర దాతలను చైతన్యపర్చడంతో పాటు, దాతలలో ఒకరిగా వ్యవహరించిన పొలసాని పల్లి సర్పంచి దంపతులు రహీమా బేగం,షేక్ హసేన దంపతులను మానవత శాఖ కార్యవర్గం సంస్థ జిల్లా సమన్వయకర్త రామిశెట్టి గంగాధర రావు సత్కరించారు. దీనిలో భాగంగా ఈ సందర్భంగా వీరికి సంస్థ తరపున మెమెంటో అందజేశారు. ఇతర సన్మాన కార్యక్రమాలను శాఖ చైర్మన్ గుళ్ళ నూకరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.

పలువురు వక్తలు రానున్న కాలంలో శాఖ చేపట్టే సేవా కార్యక్రమాల్లో తాము సైతం దాతలుగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మానవత సంస్థ జిల్లా కార్యదర్శి ఎ.ప్రసాద్, శాఖ సభ్యులు గోసు గుంట రమణ శంకర్,టి.వి. ఉమామహేశ్వరరావులతో పాటు పలువురు తాజా ,మాజీ శాఖ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బాలుడిని బంధించిన చేపల చెరువుల యజమానులు



**నిడమర్రు,మేజర్ న్యూస్ :** బాలుడుని చైన్లుతో కట్టేసి బంధించిన ఘటన జరిగింది. బాలుడి తండ్రి వివరాల మేరకు నిడమర్రు మండలం ఉప్పరగూడేనికి చెందిన బాలుడు 10వ తరగతి చదువుతున్నాడు, కొల్లేరులో గొర్రెలు కాస్తున్న తండ్రి వద్దకు బయలుదేరాడు. మార్గమధ్యంలో జిరాయితీ భూముల్లో బాలుడు చేపలు పట్టాడంటూ వెంకన్న,పండు అనే వ్యక్తులు బాలుడిని గ్రామంలోకి తీసుకెళ్లి కుక్కల గొలుసుతో కట్టేశారని,తరువాత మందలించి బాలుడుని వదిలేశారని బాలుడి తండ్రి వివరించాడు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** మండలంలోని వెంకట కృష్ణాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సామాన్య కార్యకర్త తాడేపల్లి రమేష్ మరణ వార్త విన్న వెంటనే రమేష్ ఇంటికి చేరుకొని వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమేష్ అంత్యక్రియలో పాల్గొని పాడెను మోసారు.రమేష్‌కి భార్య ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పి తక్షణ సహాయం కింద 50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు

## శ్రీవారి సన్నిధిలో అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి దంపతులు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు ఆదివారం ఉదయం ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకులుగా స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పనికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలు అందించారు.

దేవాలయ డిప్యూటీ ఈవో బాబురావు స్వామివారి జ్ఞాపకం అందించారు. ఈ క్రమంలో ఆలయ సూపరింటెండెంట్ రమణ రాజు సిబ్బంది ఉన్నారు.

# కొబ్బరి,ఆయిల్ ఫాం తోటలో అంతర పంటగా కోకో

**- జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎస్ రామ్మోహన్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మన రాష్ట్రంలో కోకోను కొబ్బరి,ఆయిల్ ఫాం తోటలో అంతర పంటగా విజయవంతంగా సాగు చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా రైతులు ఎంతో ప్రయోజనం పొందుతున్నారని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎస్ రామ్మోహన్ తెలిపారు. కోకో గింజలకు జాతీయంగా అంతర్జాతీయమైన డిమాండ్,పంట దిగుబడిలో కలిగిన ఒడుదుడుకుల వలన సాధారణంగా ఒక కేజీ నాణ్యమైన ఎండు గింజ ఖరీదు 200 నుండి 250 వరకు ఉండేదల్లా గత సంవత్సరం 2024లో వెయ్యి రూపాయలు పైబడి ధర పలికి రైతులకు ఎన్నో రెట్లు లాభాలను అందించిందన్నారు. దీంతో రైతులు అంచనాలు పెరుగుతూ పోయాయని,. కానీ ప్రస్తుతం కోకో గింజల మార్కెట్ అంచనాలను అందుకోలేక కేజీ 550 రూపాయల నుండి 650 రూపాయలు చొప్పున మంచి నాణ్యమైన గింజలను కొనుగోలుదారులు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో సమస్యను రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా రాష్ట్ర ఉద్యాన శాఖ రైతులతో చర్చించి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించగా చాక్లెట్ తయారీలో ప్రధాన ముడి సరుకుగా ఉపయోగించే కోకో గింజలను నాణ్యత ప్రమాణాలు పాటించకుండా తయారుచేసి అమ్మకానికి ఉంచడం జరిగిందని గమనించి తక్షణమే ఈసమస్యను నివారించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.కోకో గింజల నాణ్యతలో కీలకమైన ఫెర్మెంటేషన్,ఎండబెట్టడం,శుభ్రమైన ప్రదేశాలలో భద్రపరచడం వంటి మెళకువలను మోండలీజ్ సాంకేతిక అధికార్లు మేనేజ్ మెంట్ సమన్వయం ముఖ్యమైన గ్రామాలలో శిక్షణ కార్యక్రమాలనుచేపట్టడం జరిగింద న్నారు. ఆదివారం రామశింగవరం, కొండల రావుపాలెం, చక్రాదేవర పల్లి,వం గూరు,తాళ్ళగోకవరం వగైరా గ్రామాలలో నిర్వహించారు. ఇటువంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేసి అవగాహనను పెంచి కోకో గింజల నాణ్యతను పెంచి మార్కెట్‌నుస్థిరపరచేఏర్పాటు చేపట్టడం జరిగిందన్నారు.

## గ్రామదేవతల 12 ఏళ్ల జాతర వేడుకలలో ఘనంగా గంప జాతర





**భీమడోలు,మేజర్ న్యూస్ :** గ్రామ దేవతలు శ్రీగంగానమ్మ, పోతురాజు బాబు, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మ అమ్మవార్ల గ్రామ జాతర వేడుకలలో భాగంగా ఆదివారం గంప జాతర ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీగంగానమ్మ పురాతన ఆలయం వద్ద పంబలి చిట్టియ్య నేతృత్వంలో గణాచారులు సంబరం నిర్వహించారు. అనంతరం గంగానమ్మకు బిందెలతో జలాభిషేకం చేసారు. పలు సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్థానిక సంతమార్కెట్ వద్దనున్న అమ్మవార్ల ఆలయం వద్ద గణాచారులకు భోజనాలు ఏర్పాటు చేసి నూతన వస్త్రాలు బహుకరించారు. ఈసందర్భంగా పంబలి చిట్టియ్య మాట్లాడుతూ జాతర వైభవంగా జరిగిందన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ



**భీమడోలు,మేజర్ న్యూస్ :** సామాజిక కార్యకర్త మండే సుధాకర్ తన స్వగ్రామంలో విద్యా వ్యాప్తికి, విద్యార్థులను చైతన్య పరచడానికి చేపట్టే కార్యక్రమాలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండే సుధాకర్ స్వగ్రామమైన సూరప్పగూడెం నుంచి పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను ప్రోత్సహించేందుకు పరీక్షా సామగ్రిని ఆదివారం స్థానికంగా గల సాల్వేషన్ ఆర్మీ ప్రార్థన ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు ప్రముఖులు అందజేశారు. దీనిలో భాగంగా విద్యార్థులకు అట్టలు,పెన్నులు,పెన్సిళ్ళు, ఎరైజర్లు, షార్పునర్లు,స్కేళ్ళు,ఇతర సామగ్రిని అందజేశారు. ప్రతి సంవత్సరం ఈ తరహా కార్యక్రమం చేపడుతున్న మండే సుధాకర్‌ను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ప్రార్థనాలయ నిర్వాహకులు కె.అబ్రహం, ఎస్తేరు రాణి, ప్రముఖులు మధు, ఆదినారాయణ పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

**- కలెక్టరేట్‌లో ఘనంగా అమరజీవికి నివాళులు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కలెక్టర్ వెట్రిసెల్వి,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో శ్రీరాములు నిస్వార్థ పోరాటయోధునిగా గాంధీజీ నుంచి ప్రశంసలు అందుకున్నారన్నారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన చేసిన ప్రాణత్యాగంతో రాష్ట్రం ఏర్పడిందన్నారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అదే పునాది అయ్యిందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు,బిసి కార్పొరేషన్ ఇడి ఎన్.పుష్పాలత,సెట్ వెల్ సీఈవో కె. ప్రభాకరరావు,డిఆర్‌డిఏ పిడి ఆర్.విజయరాజు,డియంహెచ్‌వో మాలిని,డీపీఆర్వో ఆర్ వి ఎస్ రామచంద్రరావు,పలువురు అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.